



# కరపత్రం

SINCE 2014

సోమవారం డిసెంబర్ 2 2024 సంపుటి :0 సంచిక : 54 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


## సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో

# రైతు భరోసా సొమ్ము

సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు శుభవార్త చెప్పారు.
- ఈ ప్రభుత్వం రైతు భరోసా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
- సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.
- రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.




హైదరాబాద్: 'మారీచుల మాయమాటల నమ్మొద్దు.. సోనియాగాంధీ గ్యారంటీగా నేను చెబుతున్నా' అని రైతులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మీడియాతో మాట్లాడారు. రైతు భరోసాపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశామని, అసెంబ్లీలో చర్చించి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామని సీఎం తెలిపారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీ ఎలా పూర్తి చేశామో.. రైతు భరోసా కూడా అదేవిధంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

వివరాలు 2 లో..

## కాంగ్రెస్ గ్యారంటీల గారడీ .. 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్



2 లో

- భారాసకు, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర కిషన్‌రెడ్డి విమర్శించారు.
- కాంగ్రెస్ గ్యారంటీల గారడీ.. 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.

## నిఖేశ్ కుమార్‌కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్

- గండిపేట మండలం పీరంచెరువు పెబెల్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలోని నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి.

2 లో

## తల్లి, కుమారుడు.. క్లాస్‌మేట్స్!



2 లో

- ఈ చిత్రంలో కనిపిస్తున్న తల్లి, కుమారుడు క్లాస్‌మేట్స్.
- ఉజ్వల భవిష్యత్తు కోసం కుమారుడిని డిప్లొమా కోర్సులో చేర్పిన తల్లి తానూ ఎందుకు నేర్చుకోకూడదని ఆలోచించారు.

## సీఎం పదవిపై వీడని ఉత్కంఠ.. స్పందించిన శిందే

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ.. ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే స్పందించారు.

2 లో




ఏటూరు నాగారం: ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు.మృతుల్లో మావోయిస్టు కీలక నేతలున్నట్లు తెలుస్తోంది. ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి భద్రు అలియాస్ పాపన్నతో పాటు అతడి దళ సభ్యులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు(43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్(22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్( 23) ఉన్నట్లు సమాచారం.

### ఏటూరునాగారం ఏజెన్సీలో ఉద్రిక్తత..

మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఏటూరునాగారం ఏజెన్సీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందగా.. మరో 8 మంది తప్పించుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వీరి కోసం ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంతో పాటు తాడ్వాయి, గోవిందరావుపేట, ఏటూరునాగారం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో గాలింపు చర్యలు ఉద్ధృతం చేశారు. ప్రధాన రహదారుల మీదుగా వచ్చి పోయే వాహనాలను నిలిపి సోదాలు నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మావోయిస్టుల నుంచి ప్రతికార చర్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఏజెన్సీలో ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

**ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్ జరిగింది.**

## పాలమూరు ప్రజలు మళ్లీ వలస పోయే పరిస్థితి తేవొద్దు:

- పరిశ్రమల కోసం లగచర్లలో ఎప్పుడో భూములు గుర్తించామని భారాస నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.



2 లో

హైదరాబాద్: పరిశ్రమల కోసం లగచర్లలో ఎప్పుడో భూములు గుర్తించామని భారాస నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు కొత్తగా భూములు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## సోనియాగాంధీ కోసం గంటపాటు ఫోన్ కాల్‌లో వేచిచూశా..నజ్మా హెప్తుల్లా



దిల్లీ: రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా స్వీయ జీవితచరిత్ర "ఇన్ పర్స్యూట్ ఆఫ్ డెమోక్రసీ: బియాండ్ పార్టీ లైన్స్" అనే పుస్తకం తాజాగా విడుదలైంది. ఇందులో ఆమె కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కి, తనకు మధ్య జరిగిన ఓ సంఘటన గురించి పంచుకున్న విషయాలు బయటకు వచ్చాయి. అదేంటంటే..

- ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా రాసుకున్న జీవిత చరిత్ర పుస్తకం తాజాగా విడుదలైంది.

## కాంగ్రెస్ పాలనలో అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు: హరీశ్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో అరెస్టులు, ఆంక్షలు, బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు అశాంతి రేపుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది విజయోత్సవాలను నిర్వహిస్తుంటే ఈ పద్ధతి ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అన్ని వర్గాలను మోసగించి 6 గ్యారంటీలను అటకెక్కించారనని మండిపడ్డారు.

ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొట్టి.. దానికీ తూట్లు పొడిచారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



# సంపాదకీయం

## ఏడాది పాలన ఎటు?

తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోంది. రాష్ట్ర విభజన తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రతిపక్షానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో రేవంత్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి పదవి చేపట్టాలన్న తన లక్ష్యాన్ని కూడా ఆయన నెరవేర్చుకున్నారు. అనూహ్యంగా ప్రతిపక్షానికి పరిమితమైన భారత రాష్ట్ర సమితి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. గతంలో మంత్రి పదవి చేపట్టిన అనుభవం కూడా లేని రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను ఇప్పుడు సమీక్షించుకుందాం! పార్టీలో ఎంతో మంది సీనియర్లు ఉన్నప్పటికీ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్టుబట్టి మరీ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు. ఆ పదవిపై ఆశలు పెట్టుకున్న భట్టి విక్రమార్క, ఉత్తమకుమార్ రెడ్డి వంటివారు సర్దుకుపోవాల్సిన పరిస్థితి. రేవంత్‌రెడ్డి కూడా పార్టీలో తనపై అసంతృప్తి ఏర్పడకుండా సీనియర్లకు సముచిత ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ పరంగా రేవంత్‌రెడ్డి జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వపరంగా ప్రజల్లో అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో మాత్రం కొంత విఫలమయ్యారని మాత్రం చెప్పవచ్చు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ప్రజల్లో అంచనాలు అమాంతం పెరిగాయి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చింది. అయితే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కేసీఆర్ ఉన్నప్పుడే క్షీణించింది. దీంతో పాత పథకాలతో పాటు కొత్త పథకాల అమలుకు నిధుల కొరత ఏర్పడింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూకుడుగా వ్యవహరించడాన్ని ప్రజలు హర్షిస్తారుగానీ ప్రభుత్వాధినేతగా ఆచితూచి వ్యవహరించాలన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించడం వల్ల రేవంత్‌రెడ్డి కొన్ని సమస్యలను కొని తెచ్చుకున్నారు. రైతులకు రుణ మాఫీ అమలు విషయంలో ముఖ్యమంత్రి తొందరపడ్డారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పన్నిన ఉచ్చులో రేవంత్ చిక్కుకున్నారు. పాత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాల అమలుకు పూనుకుంటే ప్రజలు హర్షిస్తారుగానీ, అమలులో ఉన్న పథకాలను నిలిపివేసి కొత్తగా ఎన్ని పథకాలు అమలు చేసినా ప్రజలు సంతృప్తి చెందరన్న మౌలిక సూత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విస్మరించారు. అందుబాటులో ఉన్న నిధులన్నింటినీ రైతు రుణ మాఫీకి మళ్లించడం వలన పాత పథకాలకు నిధుల కొరత ఏర్పడింది. ఫలితంగా రైతు భరోసా వంటి పథకాల అమలు నిలిచిపోయింది. దీనిపై ప్రజల్లో, ముఖ్యంగా రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ఈ పరిస్థితిని గ్రహించిన రేవంత్‌రెడ్డి రైతు భరోసా ఇవ్వటానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పెదవి విరవడానికి పెన్షన్ల పెంపు వంటి హామీలతోపాటు అభివృద్ధి పథకాల అమలు నిలిచిపోవడం కూడా కారణంగా కనిపిస్తోంది. అనేక నీటి పారుదల ప్రాజెక్టులు నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయి. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం లోపించడంతో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కోసం వెతుక్కోవలసిన పరిస్థితి! కేసీఆర్ పాలనలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు కూడా చెల్లింపులకు నోచుకోలేదు. మరోవైపు ప్రభుత్వ నిర్ణయాల వల్ల రియల్ ఎస్టేట్ రంగం మందగించింది. ఈ కారణాల వల్ల ప్రజల వద్ద నగదు చెలామణీ తగ్గిపోయింది. ఫలితంగా ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ లోపించింది.

### ఏడాదిలోనే ఎందుకీ మార్పు...

రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన కొత్తలో ఆయన వ్యవహార శైలి పట్ల ప్రజల్లో మంచి స్పందనే వచ్చింది. అయితే ప్రభుత్వాధినేతగా నిర్ణయాలు తీసుకొనే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించాలన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించడంతో ఆయన విమర్శలను కొని తెచ్చుకుంటున్నారు. ఉదాహరణకు 'హైడ్రా' ఏర్పాటు! చెరువులు, కుంటల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటును అందరూ స్వాగతించారు. ఎప్పుడయితే పేదలు, మధ్యతరగతి వాళ్లు నిర్మించుకున్న, కొనుగోలు చేసిన ఇళ్లను కూల్చే ప్రయత్నం జరిగిందో అప్పటి నుంచి హైడ్రాపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. ఫాం హౌజ్‌లను కూల్చివేసినప్పుడు స్వాగతించిన వాళ్లు సామాన్య ప్రజల ఇళ్ల జోలికి వచ్చేసరికి వ్యతిరేకించారు. అదే సమయంలో మూసీ ప్రక్షాళన తెరమీదకు రావడంతో ప్రజల్లో ప్రభుత్వంపై అపోహలు నెలకొన్నాయి. మూసీ ప్రక్షాళన%-% హైడ్రా వంటి ఆపరేషన్లను ఒకే పర్యాయం అమలు చేయాలనుకోవడమే ప్రభుత్వం చేసిన తప్పు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరేడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందిగానీ, మొదటగా మూసీకి ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేయబోతున్నట్టుగా వాటిపై ఎరుపు రంగు అక్షరాలతో మార్కింగ్ చేయించడం మరో తప్పిదం. నిజానికి ఈ చర్యకు హైడ్రాతో సంబంధం లేదు. అయినా హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు జరగబోతున్నాయన్న ప్రచారం జరిగింది. దీంతో మూసీ ప్రక్షాళనను ప్రజలు అపార్థం చేసుకున్నారు. నిజానికి ప్రభుత్వం కూడా ముందుగా అక్రమణల తొలగింపు జోలికి వెళ్లకుండా ఉండాల్సింది. పై నుంచి, కింది నుంచి మూసీ ప్రక్షాళన పనులు చేపట్టి ఉంటే ఈ ప్రాజెక్టును ప్రజలు అర్థం చేసుకొని

# తల్లి, కుమారుడు.. క్లాస్‌మేట్స్!

మొదటిపేజీ తరువాయి

తరగతి గదిలో రోషన్, అతడి తల్లి స్వర్ణలత (వృత్తాల్లో) ఈ చిత్రంలో కనిపిస్తున్న తల్లి, కుమారుడు క్లాస్‌మేట్స్. ఉజ్వల భవిష్యత్తు కోసం కుమారుడిని డిప్లొమా కోర్సులో చేర్పించిన తల్లి తానూ ఎందుకు నేర్చుకోకూడదని ఆలోచించారు. ఇంకేముంది.. ప్రవేశం తీసుకుని తనయుడితో కలిసి తరగతులకు హాజరవుతున్నారు. స్ఫూర్తిదాయకమైన ఈ ఉదంతానికి పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామం వేదికైంది. 38 ఏళ్ల జక్కుల స్వర్ణలతకు ఇంటర్మీడియెట్ చదివే సమయంలో పెళ్లయింది. కూలి పని చేసే భర్త లక్ష్మణ్ ప్రోత్సాహంతో ఆమె దూరవిద్యలో డిగ్రీ, పీజీ చదివారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రోషన్‌ను ఐటీఐలో ఏడాది కాలపరిమితి కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులో చేర్చాలని నిర్ణయించారు. ఈ కోర్సు అభ్యసించేందుకు వయోపరిమితి 45 సంవత్సరాల వరకు ఉండటంతో సెప్టెంబరులో నిర్వహించిన స్పాట్ అడ్మిషన్‌లో కుమారుడితో కలిసి ఆమె సైతం ఐటీఐలో చేరారు. ఇద్దరూ కలిసి రోజూ 15 కి.మీ. దూరంలోని పెద్దపల్లి ఐటీఐలో తరగతులకు హాజరవుతున్నారు. తాను నేర్చుకోవడంతో పాటు కుమారుడిని ప్రోత్సహించేందుకు ఈ కోర్సులో చేరినట్లు స్వర్ణలత 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

# సోనియాగాంధీ కోసం గంటపాటు ఫోన్ కాల్‌లో వేచిచూశా..నజ్మా హెప్తుల్లా

మొదటిపేజీ తరువాయి

1999లో తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యానని ఆ విషయం తెలియజేయడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫోన్ చేశానని నజ్మా హెప్తుల్లా పేర్కొన్నారు. అయితే ఆమె సిబ్బంది ఒకరు తనతో మాట్లాడి "మేడం బిజీగా ఉన్నారు..లైన్‌లో ఉండండి" అని చెప్పారని, తాను గంటపాటు ఫోన్ లైన్‌లో ఉన్నా సోనియా గాంధీ తనతో మాట్లాడలేదని తెలిపారు. ఈ ఘటనతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని..మళ్లీ ఆ విషయం గురించి సోనియాతో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అయితే అంతకు ముందు ఐపీయూ ప్రెసిడెంట్ పదవికి తన పేరును సిఫార్సు చేసే ముందు ఆమె తనను అభినందనలు తెలిపారని గుర్తు చేసుకున్నారు.

అదే సమయంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ఫోన్ చేయగా ఆ విషయం విని ఆయన సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. భారత దేశానికి గౌరవం తెచ్చావని మెచ్చుకున్నారని తెలిపారు. 2000 సంవత్సరంలోనూ న్యూయార్క్‌లో జరిగిన "మిలీనియం కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్" కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా సోనియా గాంధీని ఆహ్వానించగా..తాను రాలేకపోతున్నానని చివరి నిమిషంలో కబురు చేశారని అన్నారు.

కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని..దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని.. అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. కానీ ఇందిరాగాంధీ హయాంలో పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యం ఉండేదని..ఆమే స్వయంగా ప్రజల్లోకి, పార్టీ నేతల్లోకి వచ్చి పరిస్థితులను తెలుసుకునేవారని గుర్తు చేసుకున్నారు.

భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నజ్మా హెప్తుల్లా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మనవరాలు. మొదట కాంగ్రెస్ నేతగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆమె 1980, 2016 మధ్య ఆరుసార్లు రాజ్యసభ సభ్యురాలిగా పని చేశారు. సోనియా గాంధీతో విభేదాలు రావడంతో 2004లో కాంగ్రెస్‌ను వీడి, భాజపాలో చేరారు. 2012లో భారతీయ జనతా పార్టీ (భాజపా) ఉపాధ్యక్షురాలిగా నామినేట్ అయ్యారు. 2014-2016 మధ్య కేంద్ర మంత్రిగా పనిచేసారు. మణిపూర్ గవర్నర్‌గా ఉన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మహిళల హక్కులు మొదలైన విషయాల గురించి పలు పుస్తకాలు రచించారు.

# సీఎం పదవిపై వీడని ఉత్కంఠ.. స్పందించిన శిందే

మొదటిపేజీ తరువాయి

ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. ముఖ్యమంత్రి పీఠంపై ఎవరు కూర్చోనున్నారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆపధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే స్పందించారు.

"ప్రజలు ఆశించిన విధంగా మా ప్రభుత్వం పాలన అందించేందుకు మరోసారి సిద్ధంగా ఉంది. ప్రజా నిర్ణయంతో మాకు మరింత బాధ్యత పెరిగింది. అయితే.. మహారాష్ట్ర సీఎంగా ఎవరు ఉండాలనేది భాజపా నిర్ణయం తీసుకుంటుంది. అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి చర్చలు జరుపుతోంది. ఈ విషయంలో మా కూటమిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. భాజపా, శివసేన, ఎన్సీపీ కలిసి ఏకాభిప్రాయానికి రానున్నాయి" అని విలేకరుల సమావేశంలో శిందే పేర్కొన్నారు.


అందుకే సొంతూరికి

సీఎం ఎంపికపై ఏర్పాటు చేసిన కీలక సమావేశం రద్దు అనంతరం ఏక్‌నాథ్ శిందే తన స్వగ్రామానికి వెళ్లారు. దీనిపై ఎదురైన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. తరచూ తన గ్రామానికి వస్తుంటానని తెలిపారు. స్వల్ప అనారోగ్యం కారణంగా సొంతూరికి వచ్చారని.. త్వరలో ముంబయికి వెళ్తారని ఆయన సన్నిహితుడు మీడియాకు వెల్లడించారు.

ఇది రాష్ట్రానికి అవమానం

డిసెంబరు 5న సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుంది. అయితే.. ఇప్పటివరకు ముఖ్యమంత్రి ఎవరనేది వెల్లడించలేదు. కానీ, భాజపా నుంచి డిప్యూటీ సీఎం ఫడణవీస్ పేరు వినిపిస్తుండగా.. కొత్తగా మురళీధర్ మోహెూల్ పేరు తెరపైకి వచ్చింది. ఈ క్రమంలోనే స్పందించిన ఏక్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు.. సీఎంను ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. "ముఖ్యమంత్రి పేరు ప్రకటించడంలో జాప్యం చేయడం రాష్ట్రానికి అవమానం" అంటూ శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే విమర్శించారు.

# అలా జరిగితే సమాజం నశించిపోతుంది: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్



ఇంటర్నెట్ డెస్క్: జనాభా తగ్గుదలపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ (%వీశీష్ణుఅ దీష్ణుస్త్రష్ఠ్%) ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంతట అదే నశించిపోతుందని పేర్కొన్నారు. నాగ్‌పుర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కుటుంబాలు సమాజంలో భాగమని తెలిపారు.

"జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం జనాభా పెరుగుదల రేటు 2.1 కన్నా దిగువకు వెళ్తే.. సమాజం నశిస్తుంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. అదే విధంగా భాషలు కనుమరుగవుతాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం" అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తరవాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందిని కంటేనే పాతతరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

## సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో

# రైతు భరోసా సొమ్ము

మొదటిపేజీ తరువాయి

రూ.7లక్షల కోట్ల అప్పుతో కేసీఆర్ తమకు ప్రభుత్వాన్ని అప్పగించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. " ప్రభుత్వం ఇంత అప్పుల్లో ఉందని కేసీఆర్, హరీశ్‌రావు, ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్, అధికారులు ఎవరూ చెప్పలేదు. మే అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ఆస్తులు-అప్పులపై శ్వేతపత్రం విడుదల చేశాం. భారాస ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతి నెలా రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. భారీగా ఉన్న అప్పు చూసి కూడా అధైర్యపడకుండా పాలన సాగిస్తున్నాం. కేసీఆర్ బకాయి పెట్టిన రూ.7,625 కోట్ల రైతు బంధు మేం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించాం. ఇప్పటి వరకు 25.35 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం. మిగతా 9 ఏళ్లు కూడా అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తామనే నమ్మకం కలిగింది. నెహ్రూ నుంచి నేటి వరకు రైతులకు తొలిప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్‌పార్టీయే. రుణమాఫీ విషయంలో భారాస ప్రభుత్వం రైతులను పదేళ్లపాటు మోసం చేసింది" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడీ .. 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భారాసకు, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీ.. 6 అబద్ధాలు 66 మోసాల పేరుతో భాజపా ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.

"కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ ఏడాదిలో నెరవేర్చలేదు. వందరోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు ఏడాది గడిచినా పూర్తి చేయలేదు. ప్రజా సమస్యలు పరిష్కరించని ఈ ప్రభుత్వం విజయోత్సవాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలను చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు.

గతేడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఏడాది గడిచినా రుణమాఫీ అందరికీ పూర్తి కాలేదు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా రైతుభరోసా ఇవ్వలేదు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో భారాస పూర్తిగా విఫలమైంది. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబపాలన, అవినీతి పాలన సాగించింది. నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. భారాస, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# పాలమూరు ప్రజలు మళ్లీ వలస పోయే పరిస్థితి తేవొద్దు:

మొదటిపేజీ తరువాయి

పాలమూరు పచ్చగానే ఉందని.. ఇప్పుడు వలసలు లేవని పేర్కొన్నారు. ప్రజలు మళ్లీ వలస పోయే పరిస్థితి తేవొద్దన్నారు.

"రూ.7,500 కోట్ల రైతుబంధు ఇవ్వలేక చేతులెత్తేశారు.. వారికి రూ.30 వేల కోట్ల బోనస్ ఎలా ఇస్తారు? రైతుబంధు ఎగవేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఎంత మందికి బోనస్ ఇచ్చారు? కేసీఆర్ హయాంలో ఎన్‌కౌంటర్లు అనేవే లేవు. వాటిని మళ్లీ ఎందుకు పునరుద్ధరించారు?" అని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు.

# నిఖేశ్ కుమార్‌కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గండిపేట మండలం పీరంచెరువు పెబెల్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలోని నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి. ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకుని.. నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఉదయం 6 గంటలకు న్యాయమూర్తి నివాసంలో హాజరుపర్చారు. నిఖేశ్ కూమార్‌కు జడ్జి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. అనంతరం ఏసీబీ అధికారులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు నిఖేశ్ కుమార్‌కు మొయినాబాద్‌లో 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, మూడు ఫామ్ హౌస్‌లు, శంషాబాద్, మియాపూర్‌లో 2 కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బంధువుల పేరుతో భారీగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.

శనివారం ఉదయమే ఏసీబీ అధికారులు నికేశ్‌కుమార్ ఇంటికి చేరుకున్నారు. ఆయన సమక్షంలోనే సోదాలు ప్రారంభించారు. మరికొన్ని బృందాలు మొయినాబాద్ మండలం తోల్కట్ట, సజ్జన్‌పల్లి, నక్కలపల్లి ఫాంహౌస్‌లతోపాటు బంధువులు, సన్నిహితులకు సంబంధించిన 19 ప్రాంతాల్లో తనిఖీలునిర్వహించి అక్రమాస్తుల దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.17,73,53,500గా తేలింది. బహిరంగ మార్కెట్‌లో సదరు అక్రమాస్తుల విలువ దాదాపు రూ.100కోట్లు ఉంటుందని అంచనా. నిఖేశ్‌ను అరెస్టు చేసినట్లు ఏసీబీ శనివారం రాత్రి వెల్లడించింది.

## నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జియం




**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 1**
నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.
వారు మాట్లాడుతూ నవంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.62 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న:- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు




**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 1**
ఈరోజు రామగిరి మండలంలోని నాగేపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఏల్లె శశిరేఖ-రామ్మూర్తి గార్ల మనుమడు ఏల్లె సుప్రియ-సందీప్ కుమారుడు శివాన్స్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసి చిరంజీవి శివాన్స్ ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,మాజీ ఎంపీపీ నీరజా తులసీరామ్, INTUC సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డి రాజ్ కుమార్,మాజీ జడ్పీటీసీ మైదం భారతి -వరప్రసాద్,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, సెంటనరి కాలనీ పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు కాటం సత్యం, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడెం శ్రీనివాస్, వేగోలపు సంతోష్,సాయిరాం, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేటి రవి,పుల్లెల సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- ప్రతి గ్రామానికి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- పరికిపండ్ల నరహరి ఐఏఎస్





**కరపత్రం: రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 1.**
ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సెంటరనరి కాలని లో భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మ గౌరవ సభ డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ వచ్చి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు, ఒక అతను ఒక 100 విగ్రహాలను ఇస్తానని చెప్పారని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు, ఇంకా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఆశయాల తో ఒక లక్ష పుస్తకాలను ప్రచురించి ప్రతి గ్రామంలో పంచాలని అన్నారు, తానే స్వయంగా లక్ష పుస్తకాలు ప్రచురించి ఇస్తానని చెప్పారు. భారత రాజ్యాంగం దళిత బహుజన ఆత్మగౌరవం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 అంబేద్కర్ వర్ధంతి వరకు ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలకతీతంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బత్తుల శంకర్ కోఆర్డినేటర్, వరుణ్ కుమార్, బాపన్న, బొంకూరి మధు, నక్క శంకర్, కనుకుంట్ల బానే, కాంగ్రెస్ పార్టీ నుండి గాండ్ల మోహన్, పివి గౌడ్, బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షుడు మల్యారి శ్రీనివాస్ మరియు పద్మశాలి సంఘ సభ్యులు, అధ్యక్షులు సారయ్య పరికిపండ్ల నరహరి ని ఘనంగా సన్మానించారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని నేమూరి హర్షిణి టాలెంట్

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి,కోరుట్ల నియోజక వర్గం**




కరీంనగర్ ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే కాంపిటీషన్ లు జరిగాయి.కృష్ణంరాజు మెమోరియల్ కప్ 2024 నవంబర్ 22,23,24 తేదీలలో జరిగిన కాంటినెంటల్ షోటోకన్ కరాటే ఇండియా (సి ఎస్ కె ఐ) ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో కోరుట్లకు చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని నేమూరి హర్షిణి ప్రతిభ చూపి, సింగిల్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించింది.గ్రూప్ విభాగంలో ప్రథమ బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించింది.అత్యుత్తమ ప్రతిభతో తన కుటుంబానికి, తన ఊరికి, మా పాఠశాలకు ప్యారుతెచ్చిన హర్షిణిని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు, కరాటే కోచ్ అల్లే రమేష్ అభినందించారు.

## నేడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,





**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 1**
నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి గార్లు..సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన పైన పింక్ మీడియా తో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది.. గురుకులాల పైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పెద్ద కుట్ర కు పాల్పడుతున్నాడు..గురుకులాల సెక్రటరీ గా ఉన్నప్పుడు నియమించుకున్న తన మనుషులతో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నాడు..పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల విషయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీచానికి పాల్పడుతున్నాడు.మా ముఖ్యమంత్రి 40 శాతం డైట్ చార్జీలు పెంచి మంచి భోజనం అందిస్తుంటే ఓర్వ లేక ఫుడ్ పాయిజన్ అంటు కుట్రలు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకు నిజాలు తెలుసు.. 10 యేళ్ళ పాటు అధికారంలో ఉండి కనీసం డైట్ ఛార్జ్ లు పెంచలేదు..తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ నేతలు మారడటం లేదు.10సంవత్సరాలుగా అన్ని వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ పార్టీని బద్నం చేస్తుందని ఆరోపించారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హాస్టళ్లను దత్తత తీసుకుంటామని అన్నారు.జిల్లాకు చెందిన మాజీ మంత్రి హరీష్ రావు గారు ప్రజలను రెచ్చ గొడుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి మాటలను,వారి అసత్య ప్రచారాలను ఏ విధంగాను నమ్మే స్థితులో లేరని వారికి సత్య- అసత్యాల గురించి వారికి తెలుసు అన్నారు.కలెక్టర్ దాడి పైన,సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ పైన రాజకీయ కుట్రలు చేస్తున్నారు.రైతు పక్షపాతిగా రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ ఏడాది కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం ఖర్చు చేయని విధంగా 54,280 కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం.రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతన్న ఇంట్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్,నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మాత్, రషీద్, మల్లేష్ యాదవ్, సాగర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బూతుర్ లో రైతు పండుగ

- పాల్గొన్న రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు





**కరపత్రం రామగిరి ప్రతినిది**
. డిసెంబర్ 1 శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో బాగంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా వారు గత మూడు రోజులుగా (నవంబర్ 28 నుండి 30వ తేదీ) మహబూబ్ నగర్ జిల్లా బూతుర్ లో జరిగిన రైతు పండుగలో పాల్గొన్నారు. ఈ మూడు రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. కిరణ్ పిల్లి, డా. టి. వినోద్ కుమార్ ఈ ఉత్సవాల్లో పాల్గొని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. ఇందులో బాగంగా కెవికె రామగిరి ఖిల్లా వారు అందిస్తున్న సాంకేతికతను రైతులకు ప్రదర్శన కోసం పెట్టారు వివిధ సాంకేతిక కరపత్రాలు రైతులకు అందించారు. మహిళా సాధికారతకు కేవీకే రామగిరిఖిల్లా వారు చేస్తున్న కృషిని మరియు శిక్షణ కార్యక్రమాలను రైతులకు చూపించారు. మహిళలకు ఆధాయం పెంపొందించడం కోసం కేవీకే అందించిన సోలార్ డ్రైయర్ మరియూ మగ్గం వర్క్, ఫాబ్రిక్ డ్రైయింగ్, విలువ ఆధారిత పదార్థాలను తయారు చేసుకోవటం గురించి వివరించారు.కొంతకాలంగా రైతులు చూస్తున్న మిరపలో నల్ల తామర పురుగు, వేరుకుల్లు, టమాటాలో సూది పురుగు, కాయతోలుచు పురుగు, వివిధ పండ్ల తోటలలో పండు ఎద, వివిధ వ్యవసాయ పంటల సమస్యలకు నివారణా చర్యలను తెలియజేసారు.
ఈ మూడు రోజుల రైతు పండుగలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రులు బట్టి వికర్మార్క, దామోధర రాజ నర్సింహ, ప్రభుత్వ సలహాధారు పోచారం శ్రీనివాస్, ఉద్యానవన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డి, మరియు వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ జానయ్య మరియు అధిక సంఖ్యలో రైతులు కృషి విజ్ఞాన కేంద్రం స్టాల్ ను సందర్శించారు.

## జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన వాసుదేవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన . దండిగారి సతీష్ ...




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 1 ....**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సిపిఎం జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు దండిగారి సతీష్ మాట్లాడుతూ నవంబర్ 29,30 తేదీలలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ పదవ జిల్లా మహాసభలలో రెండవసారి ఏకగ్రీవంగా, జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనటువంటి, మిల్కూరి వాసుదేవ రెడ్డి కి, అలాగే, జిల్లా కమిటీ సభ్యులుగా, ఎన్నిక కాబడ్డ శీలం అశోక్, కొప్పుల శంకర్, కి, సిపిఎం పార్టీ టౌన్ శాఖ జమ్మికుంట, నుండి శాఖ కార్యదర్శి దండిగారి సతీష్, విప్లవ శుభాభివందనాలు తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యలపై నిరంతరం, పోరాటాలు చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక,రైతు వ్యతిరేక విధానాలపై, నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్స్ట్) జిల్లా మహాసభలలో తీసుకున్న కర్తవ్యాలను, ముందుకు తీసుకెళ్తామని, రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసే అంతవరకు బలమైన ప్రజా పోరాటాల ద్వారా నిర్వహిస్తామని అలాగే జమ్మికుంట పట్టణంలో 30 వార్డులలో, రోడ్లు డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం చేయాలని, పట్టణంలో మళ్లీ పందులు కోతుల బెడద విపరీతంగా ఉందని, మరోపక్క వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, వీటి సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి దండిగారి సతీష్ డిమాండ్ చేశారు.

## బోధన్ పట్టణ పద్మశాలి కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం...



**కరపత్రం బోధన్ డిసెంబర్ 01..**
బోధన్ పట్టణ పద్మశాలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జిల్లా బాధ్యులు,గౌరవ జిల్లా అధ్యక్షులు యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులగం హన్మాండ్లు, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, చేనేత ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ ల చేతుల మీదుగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య, వీడీసీ అధ్యక్షులు గంగాధర్ పట్వారీ లు విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన గుర్రం సంతోష్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ మహేష్, కోశాధికారి బిల్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్యామల శివ కుమార్, చింతకింది రమేష్, కలకొకల నవీన్, మోత్కూరు స్వరూప, కార్యదర్శి బేతి గంగారాం, గంగుల శ్యామ్, చిలుక విజయ్, నిగ్గ రమాదేవి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు లోల శంకర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గంగుల దాస్, చిలుక రాములు, గంగుల లక్ష్మణ్, ఆడెపు శంకర్ రాములు, బేట్ల రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు...



**కరపత్రం బోధన్ డిసెంబర్01..**



బోధన్ పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1నుండి 9వరకు ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసిందని, ఇందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, మేనేజర్ ఫారూఖ్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, అబ్దుల్లా, దూప్ సింగ్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సింహ గర్జన మహాసభకు బయలుదేరిన మాలలు..



**కరపత్రంబాన్సువాడ, డిసెంబర్ 1**




ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఆదివారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జన మహాసభకు బాన్సువాడ నియోజకవర్గం నుండి మాలలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అసత్యాలను ప్రచారం చేస్తూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న దళారులకు బుద్ధి చెప్పేందుకు, గ్రామ గ్రామాన మాలలందరూ ఏకతాటిపైకి వచ్చారని, మాలల సమాజానికి వాస్తవాలను తెలియజేసేందుకు సింహ గర్జన మహాసభలో వక్తలు దిశ నిర్దేశం చేనున్నట్లు ఆయన తెలిపారు. బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామం నుండి మాలలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైసయ్య, అర్జున్, శాంతాపూర్ సాయిలు, శంకర్ రమేష్, వినోద్, శ్రీనివాస్, నర్సింలు, మన్నే చిన్న సాయిలు, తదితరులు తరలి వెళ్లారు.

# కాకతీయ విద్యా సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**– పి.డి.ఎస్.యూ డిమాండ్...**




**కరపత్రం నిజామాబాద్,డిసెంబర్ 01 :**
విద్యార్థి మృతికి కారణమైన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్,జన్నారపు రాజేశ్వర్ లు డిమాండ్ చేశారు.నిజామాబాద్ నగరంలోని సాయినగర్ ఆకుల హన్మంతు భవన్ లో పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ,కాకతీయ విద్యాసంస్థల్లో గత రెండురోజుల క్రితం జశ్వంత్ రెడ్డి అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి మృతి చెందటం పట్ల పిడిఎస్ యూ తీవ్ర దిగ్బంతి వ్యక్తపరుస్తుంది.అలాగే మృతికి కారణమైన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకొని విద్యాసంస్థ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.విద్యార్థి అనారోగ్యంతో ఉన్నాడని మూడు రోజుల క్రితం సంబంధిత వార్డెన్ కు,బాధ్యులకు సమాచారం అందించిన పట్టించుకోకుండా విద్యార్థి పట్ల దురుసుగా వ్యవహరించి విద్యార్థి మృతికి కారణమయ్యారని మండిపడ్డారు.హాస్టల్లో సరైన సౌకర్యాలు భోజన వసతులు కల్పించకుండా కేవలం లాభార్జనే ధ్యేయంగా కాకతీయ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఒక ఫోన్ కాల్ చేసి తల్లిదండ్రులకు సమాచారం అందిస్తే,విద్యార్థి బ్రతికే ఉండేవారని అన్నారు.అలాగే విద్యార్థి మృతి చెందిన తర్వాత కనీసం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన దుస్థితి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.తప్పు చేయకపోతే ఎందుకు విద్యార్థిని దొంగ చాటున తల్లిదండ్రులకు అప్పగించారని ప్రశ్నిస్తున్నామన్నారు.వెంటనే విద్యాశాఖ అధికారులు,కలెక్టర్ స్పందించి పోస్టుమార్టం రిపోర్ట్ తారుమారు కాకుండా చూసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే మృతికి చెందిన కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,నాయకులు రవీందర్,అక్షయ్,రాకేష్ ,వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు వయసుతో సంబంధం లేదు






**– క్రీడలు మనిషి జీవితంలో నిరంతర ప్రక్రియ...**
**– ఏ ఆర్ ఏసిపి కందునూరి నాగయ్య...**

**కరపత్రం నిజామాబాద్ స్పోర్ట్స్,డిసెంబర్ 01 :**
నిజామాబాద్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్య అతిథిగా ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన నిజామాబాద్ ఏ ఆర్ ఏ సి పి కందునూరి నాగయ్య హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.క్రీడలకు వయసుతో సంబంధం లేదని క్రీడలు జీవితంలో నిరంతర ప్రక్రియ అని తెలిపారు.యుక్త వయసులో ఉన్న యువకులు ఫోన్లకు దూరం ఉండి నిరంతరం మైదానానికి చేరుకొని ఏదో ఓ క్రీడను ఎంచుకొని నిరంతరం సాధన చేయాలని కోరారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ నేషనల్ మాస్టర్ ఫిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ,నిజామాబాద్ మాస్టర్ రెడ్డికి అసోసియేషన్ నిర్వహించిన ఈ టర్నికి ఇంత ఆదరణ లభించడం అభినందనీయమని కొనియాడారు.తను సైతం 45 వయసులో క్రీడలు ప్రారంభించామని తనకి



ఇప్పుడు 80 సంవత్సరాలు నిరంతరంగా స్విమ్మింగ్ సైకిల్ పోటీలలో జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటున్నానని తెలిపారు.అనంతరం క్రీడల్లో మెడల్ సాధించిన క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్లతో సత్కరించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభించిన ఈ క్రీడా పోటీలను నిజామాబాద్ జిల్లా మాస్టర్ అథ్లెటిగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్ బద్దం గోపిరెడ్డిలు ప్రారంభించారు.ఈ పోటీలకు సుమారు 200 మంది క్రీడాకారులు 30 వయసు నుంచి 75 వయసు పైబడిన పురుషుల మహిళలు పాల్గొన్నారు.నిజామాబాద్ మాస్టర్స్ అసోసియేషన్ పోటీల్లో జిల్లాలో ఇంత ఆదరణ లభించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ,పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా మాస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్ బద్దం గోపిరెడ్డిలు అభినందనలు తెలియజేశారు. వీరికి 5 కిమీ నడక,5 కిమీ పరుగు



పందెం,షార్ట్ పుట్,డిస్క్ త్రో 100 మీటర్స్ పరుగు పందెం పోటీలను నిర్వహించారు.ఈ పోటీలో మొదటి మూడు స్థానాలు సాధించిన క్రీడాకారులకు గోల్డ్,సిల్వర్,బ్రంజ్ మెడల్స్ను తోపాటు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ టోర్నీలో మొదటి రెండు స్థానాలు సాధించిన క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకెళ్ళనున్నట్లు నిజామాబాద్ జిల్లా మాస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్ బద్దం గోపి రెడ్డి కార్య నిర్వాహక కార్యదర్శి కిరణ్ కుమార్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగమణి,నిజామాబాద్ మాస్టర్ అసోసియేషన్ ట్రెజరర్ నితారెడ్డి, రాష్ట్ర సైక్లింగ్ కార్యదర్శి విజయ్ కాంత్, ప్రభు కుమార్,రేఖా రాణి పల్లవి ప్రతిభ అనురాధ సునీత, దశరథ్ గోపి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డీఎస్పీ గంగాధర్ ను భారీ మెజార్టీతో గెలిపియండి తూర్పాటి లింగయ్య.........

**కరపత్రం జమ్మికుంట డిసెంబర్ 1......**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తూర్పాటి లింగయ్య మాట్లాడుతూ సంచార జీవిగా. చదువుకొని ఎస్సైగా. సీఐగా. డీఎస్పీగా తను సర్వీస్ అందించి. త్వరలో జరగబోతున్న పట్టభద్రుల ఎలక్షన్లో నిలబడడం కొరకు 12 సంవత్సరాలు డిఎస్పీగా సర్వీస్ ఉన్న తన పదవికి రాజీనామా చేసి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న మధనం గంగాధర్ వి ఆర్ ఎస్ డీఎస్పీ మొదటిసారిగా మన హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా. హుజురాబాద్ వాకర్స్. జమ్మికుంట వాకర్సుతో ముఖాముఖి చర్చించడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించగలరని. రెండు పట్టణాలకు సంబంధించిన వాకర్స్ ని ని కోరడం జరిగింది. 2. పట్టణాలకు సంబంధించిన వాకర్స్ కూడా సానుకూలంగా స్పందించి మా మొదటి ప్రాధాన్యత ఓటు వేయడం. వేయించడం మీ గెలుపులో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన మధనం గంగాధర్ డి.ఎస్.పి.(విఆర్ ఎస్ ) కి . బేడ బుడగ జంగంబి జన



సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిగిరి సంపత్ కుమార్. వానరాశి జాన్. రేవల్లి వెంకటేష్. చింతల అంజి. తూర్పాటి రాజు. తూర్పాటి చిన్న. భూతం అంజి. మోటం రామ్ కుమార్. తూర్పాటి రాజు. తదితరులు పాల్గొన్నారు